KR TV
మన
క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :25 | బుధవారం ,25 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

నేటిమాట



"సమాజం ఎంత అభివృద్ధి చెందిందో కొలవాలంటే ముందు ఆ సమాజంలో మహిళ ఏ స్థానంలో ఉందో చూడాలి."

-కార్ల్ మార్క్స్..

జమ్ముకశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- లోయలో పడిన ఆర్మీ వాహనం..
- ఐదుగురు జవాన్లు మృతి..
- మరికొందరి పరిస్థితి విషమం..

జమ్మూ కాశ్మీర్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : జమ్ముకశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం లోయలో పడి ఐదుగురు మరణించారు.. మరో 8 మంది సైనికులకు తీవ్రగాయలయ్యాయి.. పూంచ్ జిల్లాలోని బాల్‌నోయ్ ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో ఆర్మీ వాహనం పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారని.. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఉన్నతాధికారులు ప్రకటించారు.. వీరిలో ఇంకా చాలా మంది జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు.

2లో

పాపులను సైతం క్షమించిన
క్రీస్తు మానవాళికి ఆదర్శం
: కేసీఆర్

హైదరాబాద్,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు. విద్వేషాన్ని వీడి వివేకంతో జీవించాలనేదే క్రీస్తు బోధనా సారాంశం అని చెప్పారు. విశ్వశాంతిని కాంక్షించే పరోపకారులకు యేసు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. సర్వమత సమానత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించింది.. క్రిస్మస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని కేసీఆర్ తెలిపారు.

కేసీఆర్ ,హరీష్ రావుకు
హైకోర్టులో ఊరట

- జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాలు సస్పెండ్
- మేడిగడ్డ కుంగుబాటు వ్యవహారంలో వారిపై ప్రైవేటు కేసు

2లో

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్..
ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!

2లో

న్యూ ఢిల్లీ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : వచ్చే ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతారు.

18 కిలోమీటర్ల నిరసనయాత్ర

- ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని గురుకుల విద్యార్థుల పోరుబాట
- మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని, కొడుతున్నారని ఆగ్రహం

2లో

వారం రోజుల్లో రేవంత్ సర్కార్ కూల్చడానికి ప్లాన్

- వారం రోజుల్లో రేవంత్ సర్కార్ కూల్చడానికి ప్లాన్
- గవర్నమెంట్ కూల్చేయడానికే ఇదంతా ప్లాన్..
- అల్లు అర్జున్ మళ్లీ జైలుకు పోవడం ఖాయం..
- లాయర్ సంచలన వ్యాఖ్యలు

2లో

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : పుష్ప-2 సినిమా సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం, ఆమె 9 ఏళ్ల కుమారుడు తీవ్ర గాయాలతో 20 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఇటీవలె హీరో అల్లు అర్జున్ అరెస్ట్, జైలుకు వెళ్లడం, ఆ వెంటనే బెయిల్‌పై బయటికి రావడంతో.. హాట్ టాపిక్‌గా మారింది. ఇక మంగళవారం విచారణకు హాజరు కావాలని చిక్కడపల్లి పోలీసులు ఇచ్చిన నోటీసులతో.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అల్లు అర్జున్‌ను పోలీసులు దాదాపు మూడున్నర గంటలపాటు ప్రశ్నలు అడిగారు.

ప్ర?భుత్వ లాంఛనాలతో ముగిసిన శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు..

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : ప్రముఖ సినీ దర్శకుడుశ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు ముగిశాయి. మహారాష్ట్ర రాజధాని ముంబై లోని శివాజీ పార్క్ఎలక్ట్రిక్ క్రిమటేరియంలో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో బెనెగల్ అంత్యక్రియలు నిర్వహించారు. శ్యామ్ బెనెగల్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. శ్యామ్ బెనెగల్ కిడ్నీ సంబంధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు.

2లో

సంధ్య థియేటర్ కేసులో 18 మంది

2లో

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా.. (డిసెంబర్ 4, 2024) బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌ని సంధ్య థియేటర్కు అల్లు అర్జున్ వచ్చారు. ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు- ఈ సమయంలో తొక్కిసలాట జరిగింది. రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యం, సెక్యూరిటీ మేనేజర్, తదితులపై పోలీసులు కేసు నమోదు చేశారు

ఉద్యోగ దరఖాస్తులపైనా
18 శాతం జీఎస్టీ..

2లో

మోదీ సర్కార్‌పై ప్రియాంక గాంధీ ఫైర్

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : కేంద్ర ప్రభుత్వం పలు వస్తువులపై విధించే జీఎస్టీపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఇక కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై సోషల్ మీడియాలో జీఎస్టీ విషయంలో వచ్చే మీమ్స్, ట్రోల్స్ మనం చూస్తూనే ఉన్నాం.

4లో

ఏ పీ లో ఫ్రీ బస్సు పథకం

7లో

మోకాలి గాయంపై ఆందోళన వద్దు: రోహిత్ శర్మ

7లో

బెన్ స్టోక్స్ 3 నెలలు క్రికెట్‌కు దూరం



8లో

ప్రభాస్ మూవీలోని పాపులర్ నేమ్‌తో..
ఆది సాయికుమార్ సినిమా



8లో

సముద్ర తీరాన సూర్య, పూజాహెగ్డే..

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్..

ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!

మొదటి పేజీ తరువాయి

న్యూ ఢిల్లీ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : ఈ సమావేశంలో సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డీకే జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు సమావేశానికి హాజరయ్యారు.

%ఇదిలా ఉండగా భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 5.4 శాతానికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల కనిష్ఠానికి చేరింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జీడిపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమైంది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీ భారీ తగ్గుదల నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. వాటి కంటే తక్కువగా పడిపోవడం గమనార్హం.

జీడీపీ 7శాతం పెరుగుతుందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేయగా.. అంచనాలకు మించి జీడీపీ పతనమైంది. రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా? లేదంటే సంస్కరణలు తీసుకువస్తుందా? అనేది ఆసక్తి నెలకొన్నది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ట్రంప్ భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచనున్నట్లు హెచ్చరించారు. మరో వైపు ఈ నెల 20న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ఆర్థిక మంత్రి ప్రీ-బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రం నుంచి ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూల ధనం వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీ లేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.

సంధ్య థియేటర్ కేసులో 18 మంది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : .ఏ-2 ఆగమతి చిన్నరామి రెడ్డి.. థియేటర్ ఓనర్
ఏ-3 ఎం. సందీప్, భాగస్వామి
ఏ-4 సుమిత్, భాగస్వామి
ఏ-5 ఆగమతి వినయ్, భాగస్వామి
ఏ-6 అశుతోష్ రెడ్డి, భాగస్వామి
ఏ-7 రేణుకాదేవి, భాగస్వామి
ఏ-8 అరుణా రెడ్డి, భాగస్వామి
ఏ-9 నాగరాజు, మేనేజర్
ఏ-10 విజయచందర్, దిగువ బాల్కనీ ఇంఛార్జి
ఏ-11 అల్లు అర్జున్, పుష్ప హీరో
ఏ-12 సంతోష్, అల్లు అర్జున్ పీఏ
ఏ-13 శరత్బన్ని, అల్లు అర్జున్ మేనేజర్
ఏ-14 రమేష్, భద్రతా బృందం
ఏ-15 రాజు, భద్రతా బృందం
ఏ-16 వినయ్ కుమార్, అభిమానుల సంఘం
ఏ-17 ఫర్వాజ్, బాడీగార్డ్
ఏ-18 మైత్రీ మూవీస్ నిర్మాతలు

యాజమాన్యం నిర్లక్ష్యం..

ఈ ఘటనకు కారణం సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని పోలీసులు భావిస్తున్నారు. అల్లు అర్జున్ వస్తాడన్న సమాచారం పోలీసులకు ఇవ్వలేదు. అదే సమయంలో.. తొక్కిసలాట జరగకుండా చూడటంలో యాజమాన్యం విఫలమైంది. అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లేందుకు అనువుగా ఏర్పాట్లు చేయలేదు. దీంతో అతన్ని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. లోపల ఉన్నవారు కూడా బయటికొచ్చేందుకు ప్రయత్నించడంతో తొక్కిసలాట జరిగి రేవతి చనిపోయింది.

విచారణకు బన్నీ..

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సుమారు రెండన్నర గంటల పాటు బన్నీని పోలీసులు ప్రశ్నించారు. 20కి పైగా ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని సమాచారం. అల్లు అర్జున్ తరపు న్యాయవాది సమక్షంలో పోలీసులు ప్రశ్నలు అడిగారు. అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు.

కేసీఆర్ ,హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు తెలంగాణ హైకోర్టులోఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటు కేసులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేస్తూ తీర్పును వెలువరించింది. భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సరిగా లేవంటూ వాటిని సస్పెండ్ చేశారు. అదే సమయంలో ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేసింది.

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగుబాటుకు అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కారణమంటూ లింగమూర్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో ప్రైవేటు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ స్వీకరించిన జిల్లా సెషన్స్ కోర్టు కేసీఆర్, హరీష్ రావులకు నోటీసులు పంపింది. దీంతో వారు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టులో దాఖలైన ప్రైవేటు కేసును కొట్టేయాలని కోరారు. ఈ మేరకు నేడు విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి.. ఆ నోటీసులను సస్పెండ్ చేసింది. కేసులో తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7కు వాయిదా వేసింది.ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ అధికారులు జోషి, రజత్ కుమార్‌ను విచారించిన ఘోష్ కమిషన్.. ఇటీవల ఐఏఎస్ స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌ను సైతం విచారించింది. ఈ క్రమంలో స్మితాను కమిషన్ ప్రశ్నించగా.. కొన్ని విషయాలు వెల్లడించినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కేబినెట్, సీఎంవోకి ఏ ఫైల్ రాలేదని స్మితా సబర్వాల్ వెల్లడించినట్లు సమాచారం. సీఎం సెక్రటరీగా జనరల్ కో ఆర్డినేషన్‌కే తన పని పరిమితమని చెప్పినట్లు తెలిసింది. కమిషన్ అడిగిన చాలా ప్రశ్నలకు స్మితా తెలియదనే సమాధానాన్నే విచారణలో వెల్లడించినట్లు తెలిసింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ సైతం కమిషన్‌కు తెలిపినట్లు తెలిసింది. ప్రాజెక్ట్ అప్రూవల్స్ సమయంలో తాను సీఎస్ లేదా ఇరిగేషన్ సెక్రటరీగా పనిచేయలేదని ఆయన వెల్లడించారు. ఇరిగేషన్ సెక్రటరీగా తాను మూడు నెలలు మాత్రమే పనిచేసినట్లు చెప్పిన సోమేష్ కుమార్.. ఆ సమయంలో ప్రాజెక్ట్ కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని వెల్లడించారు.

ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు..

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : 1934లో హైదరాబాద్ రాష్ట్రంలోని తిరుమలగిరి ప్రాంతంలో శ్యామ్ బెనెగల్ జన్మించారు. సినీ రంగానికి అందించిన సేవలకుగాను ఆయన పద్మ శ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ జాతీయ అవార్డులను అందుకున్నారు. శ్యామ్ బెనెగల్ సికింద్రాబాద్ ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ ఎకనామిక్స్ పట్టా పొందారు.సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలపై ఆయన సినిమాలు రూపొందించారు. ఎనిమిది సార్లు జాతీయ అవార్డులు అందుకున్నారు. శ్యామ్ బెనెగల్‌కు అంకూర్ (1974), నిషాంత్ (1975), మంతన్ (1976), భూమిక (1977), జునూన్ (1978) సినిమాలు బాగా పేరు తెచ్చిపెట్టాయి. ఆయన జబర్‌దస్త్ డాక్యుమెంటరీని రూపొందించారు. జాతీయ సినిమా అవార్డులలో హిందీ కేటగిరీలో శ్యామ్ బెనెగల్ ఏకంగా ఏడుసార్లు అత్యుత్తమ సినిమా అవార్డులు అందుకున్నారు.

జమ్ముకశ్మీర్‌లో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు బలగాలను మోహరించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆర్మీ రిలీఫ్ అండ్ రెస్క్యూ టీమ్ (సైన్యం) తోపాటు జమ్ముకశ్మీర్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆర్మీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి లోతైన లోయలని పడిపోయిందని అధికారులు చెప్పారు. ఈ ప్రాంతం %బాజ% సమీపంలో ఉందని పేర్కొన్నారు. సైనిక వాహనం సైనికులను పోస్ట్ వైపు తీసుకెళ్తోంది.. ఈ సమయంలో అదుపు తప్పి లోతైన లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే ఆర్మీ రిలీఫ్ అండ్ రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని సైనికులను రక్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తెలిపారు.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

గత నెలలో కూడా ఇలాంటి ప్రమాదం..

గత నెలలో కూడా జమ్మూ కాశ్మీర్‌లో ఇలాంటి ప్రమాదం జరిగింది.. ఈ ఘటనలో ఒక ఆర్మీ జవాన్ ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడ్డారు. ఈ ప్రమాదం నవంబర్ 4న కలకోట్‌లోని బడోగ్ గ్రామ సమీపంలో జరిగింది. ఇందులో హీరో బద్రీలాల్, కానిస్టేబుల్ జైప్రకాష్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేరారు.

ఉద్యోగ దరఖాస్తులపైనా 18 శాతం జీఎస్టీ..

మోదీ సర్కార్‌పై ప్రియాంక గాంధీ ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష పార్టీలతోపాటు, సామాన్యులు కూడా కొన్ని వస్తువులపై నరేంద్ర మోదీ సర్కార్ విధిస్తున్న జీఎస్టీపై తీవ్రంగా మండిపడుతూ ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కూడా ఇవ్వడం చేతకాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఉద్యోగ నియామకాల కోసం చేసుకున్న అప్లికేషన్లపై మాత్రం జీఎస్టీని వసూలు చేస్తోందని మండిపడ్డారు.

ఇక నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన అగ్నివీర్ సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తులపైనా 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారని ట్విటర్ వేదికగా ప్రియాంక గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కల్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లోని పలు ఉద్యోగాలకు సంబంధించి ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో దరఖాస్తు ఫీజుతో పాటు దానిపై జీఎస్టీ వేయడాన్ని ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. నోటిఫికేషన్‌లో అన్ రిజర్వ్‌డ్, ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ కేటగిరీల అభ్యర్థులకు రూ.1000.. ఎస్సీ/ఎస్టీలకు రూ.600 దరఖాస్తు ఫీజు ఉంది. వీటికి అదనంగా.. దానిపై 18 శాతం జీఎస్టీ కూడా ఉండటం గమనార్హం.

ఈ క్రమంలోనే దానికి సంబంధించిన ఫోటోను ట్వీట్ చేసిన ప్రియాంక గాంధీ.. కేంద్రంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లపై 18 శాతం జీఎస్టీ వసూలు చేయడం అంటే గాయాలపై ఉప్పు రుద్దడమేనని మండిపడ్డారు. అప్లికేషన్ ఫీజుతోపాటు జీఎస్టీ చెల్లించి.. దరఖాస్తు చేసిన తర్వాత.. ప్రభుత్వ వైఫల్యం వల్ల పేపర్ లీక్ అయితే.. అవినీతి జరిగితే.. నిరుద్యోగ యువత కష్టపడి చెల్లించిన ఆ డబ్బు వృథా అవుతుందని ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పిల్లలను చదివించేందుకు.. వారి తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతున్నారని.. చివరికి వారిని పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రతి పైసా పొదుపు చేస్తుంటే.. బీజేపీ ప్రభుత్వం మాత్రం వారి కలలను ఆదాయ వనరుగా మార్చుకుందని మండిపడ్డారు.

వారం రోజుల్లో రేవంత్ సర్కార్ కూల్చడానికి ప్లాన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : ఈ నేపథ్యంలోనే తాజాగా స్పందించిన అడ్వకేట్ పోడూరి శ్రీనివాస్ రెడ్డి.. అల్లు అర్జున్ మళ్లీ జైలుకు వెళ్తారని తేల్చి చెప్పారు.తాజాగా హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన లాయర్ పోడూరి శ్రీనివాస్ రెడ్డి.. అల్లు అర్జున్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై కీలక వ్యాఖ్యలు చేసిన ఆయన.. అల్లు అర్జున్‌పై కేసు నమోదై.. జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు. అయితే అల్లు అర్జున్‌కు బెయిల్ కొద్ది రోజులకు మాత్రమే వచ్చిందని పేర్కొన్న లాయర్ శ్రీనివాస్ రెడ్డి.. అది కూడా మరో 2, 3 రోజుల్లో రద్దు అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బెయిల్ రద్దు అయితే అల్లు అర్జున్ మళ్లీ జైలుకు పోవడం ఖాయమని తెలిపారు.ఈ క్రమంలోనే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయంటూ పోడూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. పుష్ప-2 సినిమాలో ఫోటో దిగడానికి అంగీకరించలేదనే కారణంతో రాష్ట్ర ముఖ్యమంత్రిని హీరో పుష్పరాజ్ మార్చేస్తాడు. అందుకు హర్ట్ అయిన హీరో ఫైనల్‌గా సీఎం పీఠాన్ని కదిలించి.. తనకు నచ్చిన వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెడతాడని.. ఇప్పుడు అలాంటి ప్లాన్ తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డిపై నడుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కొంతమంది తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని దుమారం రేపే వ్యాఖ్యలకు తెరతీశారు.గత 48 గంటలుగా ఈ వ్యవహారంలో పెద్ద కుట్ర జరుగుతోందని.. అల్లు అర్జున్ వెనుక ఓ శక్తి ఉందని పేర్కొన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చడానికి ప్లాన్ చేశారని.. ఈ వారం రోజుల్లోనే ప్రతిపక్షాలు తాము అనుకున్న పని చేయాలనుకుంటున్నాయని పోడూరి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జీసిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

18 కిలోమీటర్ల నిరసనయాత్ర

- ☞ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని గురుకుల విద్యార్థుల పోరుబాట
- ☞ మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని, కొడుతున్నారని ఆగ్రహం
- ☞ గద్వాల కలెక్టరేట్‌కు తరలిన విద్యార్థులు
- ☞ చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్

జోగులాంబ గద్వాల ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) :

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురుకుల విద్యార్థులు రోడ్డెక్కారు. మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లిలోని పాఠశాల విద్యార్థులు 150 మంది 18 కిలోమీటర్లు పాదయాత్రగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టర్‌ను కలిసేందుకు విద్యార్థులు రావడంతో కార్యాలయ గేటుకు తాళం వేయడంతో గేటు బయటే బైఠాయించారు. అనంతరం హాల్‌లో రెండు గంటలకు పైగా వెయిట్ చేయించారు. చివరికి 10 మంది విద్యార్థులను తన చాంబర్‌లోకి కలెక్టర్ పిలిపించుకొని మాట్లాడారు.

గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్ తమను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని విద్యార్థులు వివరించారు. గతంలో రెండుసార్లు సస్పెండ్ అయిన ప్రిన్సిపాల్‌ను కేటాయించారని వాపోయారు. తమను దూషించడంతో పాటు అకారణంగా చేయిచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతడి వేధింపులతో చాలా మంది టీసీలు తీసుకొని వెళ్లిపోయారని తెలిపారు. ఖాళీ అయిన సీట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ చెప్పడంతో విద్యార్థులు శాంతించారు. వీరిని ప్రత్యేక బస్సులో బీచుపల్లి గురుకులానికి తరలించారు.

తెలంగాణ

సీఆర్టీ ల సమ్మెకు దివ్య శ్రీ ఫౌండేషన్ మద్దతు

- వారం పది రోజులుగా ఉట్నూర్ ఐటిడిఎ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న సీఆర్టీ లకు మద్దతుగా సమ్మెలో ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్
- దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

అదిలాబాద్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఉట్నూర్ సీఆర్టీ ల సమ్మెకు దివ్య శ్రీ ఫౌండేషన్ మద్దతు దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సి ఆర్ టి లకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,వారికీ ప్రతి నెల ఒకటో తేదీన వేతనం(జీతం)ఇవ్వాలని, మహిళా సి ఆర్ టి లకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, తదితర 9 డిమాండ్లతో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ ముందు నిరాహార దీక్ష చేస్తున్న సి ఆర్ టి లకు మద్దతు ఇస్తూ, దీక్షా శిబిరాన్ని వెళ్లి, ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెళ్లి సంఘీభావం తెలపడం జరిగింది.న్యాయమైన డిమాండ్లను తీర్చాలని దీవ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ కోరారు.

అమెరికావ్యాప్తంగా విమానాల నిలిపివేత.. ఎందుకంటే..!

న్యూస్ డెస్క్ , 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):: అమెరికావ్యాప్తంగా అమెరికా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్య కారణంగా విమానాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. సమస్యను పరిష్కరించి విమానాల రవాణాను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అమెరికా ఎయిర్‌లైన్స్ అధికార ప్రతినిధి తెలిపారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా దేశీయంగా ఎక్కువగా రాకపోకలు జరిగే సమయంలో విమానాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే డొమెస్టిక్ విమానాల రాకపోకలు నిలిచిపోవడానికి సరైన కారణం ఏమిటో అమెరికా ఎయిర్‌లైన్స్ ఇంకా స్పష్టం చేయలేదు.

నేడు ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటన

కొమరం భీం ఆసిఫాబాద్ , 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):నేడు ఆసిఫాబాద్ ఆదివాసీ భవనంలో ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆత్మీయ సమ్మేళనం లో ఆసిఫాబాద్ జిల్లా కీ రానున్నారు గిరిజన లంబాడి లకు రావాల్సిన హక్కుల కోసం క్షేత్ర స్థాయిలో బంజారా సోదరుల ఐక్యత బలోపేతం చేయడానికి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున ఆసిఫాబాద్ జిల్లా పరిధి పరిసర ప్రాంతాలలో ఉన్న అల్ ఇండియా బంజారా సేన సంఘం మరియు అన్ని సంఘాల నాయకులు జాతి మేధావులు సమస్త లంబాడి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమీక్ష సమావేశం విజయవంతం చేయాలనిరాథోడ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు

అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,
మాజీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ బీమయ్య డిమాండ్.

వికారాబాద్ , 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, అదేవిదంగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ బీమయ్య, పలువురు మండల కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులను కల్పించిన చరిత్ర అంబేద్కర్ దేనని అన్నారు. అమిత్ షా దూరహంకారానికి నిదర్శనమని విమర్శించారు.వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ , బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ , అమృతప్ప, హన్మంతు,జెక్కెపల్లి మహిపాల్ , మధుసూధన్ రెడ్డి, పగడియల్ రఘురామ్ రెడ్డి, వికాస్ జోషి ,గ్రామ కమిటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్,ఉమేష్, బలరాం, ఎల్లప్ప, నాగప్ప, అంజిలయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పూలజీ బాబా సమాధి మహెూత్సవం

బాబా సమాధి పూజ మరియు జెండా పూజ చేసిన బాబా చిరంజీవులు ఇంగిలే కేశవ్ వమాన్

జైనూర్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): కొమురం భీం జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో శ్రీ సిద్దేశ్వర సంస్థాన్ యందు శ్రీ పులాజి బాబా ఆరవ సమాధి మహెూత్సవ కార్యక్రమం ప్రారంభమైంది ముందుగా బాబా సమాధి వద్ద బాబా సతీమణి దురుపతా బాయి చేతుల మీదుగా పూజ చేశారు అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం సందర్భంగా జండా పూజ చేసి ధ్యాన ధరణ తో కార్యక్రమాన్ని ప్రారంభించారు ధ్యాన మందిరంలో మహారాష్ట్ర తెలంగాణ నుంచి భక్తులు భారీగా తరలివాచారు

ఈ సందర్భంగా సమస్థాన్ ఆద్యక్షుడు కేశవ్ రావు మాట్లాడుతూ బాబా చేసిన సేవలు మారువలేనివి నేటికి ఎన్నో కుటుంబాలు చెడు వ్యాసాలనకు దూరంగా ఉంటున్నారు రెండు రోజులు కార్యక్రమం వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మన్ గూడ మామడ సర్పంచ్ కేశవ్ పట్నపూర్ సర్పంచ్ ఖండరే బాలాజీ గ్రామ పటేల్ గంగాధర్ దంబి పటేల్ సమస్థాన్ కార్యదర్శి దాదా రావు మగడే కోండిబా బర్గె బందుకే భగవాన్ తదితరులు పాల్గొన్నారు

వికారాబాద్, ఆర్ టీ సి,బస్ స్టాండ్ లో ఘనంగా క్రిస్ మస్ వేడుకలు, డి ఎం, గడ్డం అరుణ.

వికారాబాద్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):వికారాబాద్ ఆర్ టీ సి బస్ స్టాండ్ లో డి ఎం సరిత ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్ మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం ప్రయాణికులకు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, ఆర్ టీ సి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ లో,అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుండి బర్తరఫ్ చెయ్యాలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా, రామ్మోహన్ రెడ్డి డిమాండ్.

వికారాబాద్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయ్యాలని వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు డా, రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు, జిల్లా ఎడిటర్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపిన మహా నీయుడు ఏసుక్రీస్తు

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

రామగుండం, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని స్థానిక బృందావన్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాట్లాడుతూ కుల మత విభేదాలు ఉండకూడదని మతాలు వేరైనా మన మనసులో అంతా ఒకటేనని అందుకే ప్రతి ఒక్కరం కులమేదైనా మతమేదైనా కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవాలని మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపిన మహానీయుడు ఏసుక్రీస్తు అని అతడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని క్రైస్తవ మత పెద్దలతో కలిసి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు కేకు తినిపించి వారికి క్రిస్మస్ శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ను క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి మడత రమేష్ రామగుండం ఎమ్ ఆర్ ఓ కుమారస్వామి, అంతర్గాం ఎమ్ ఆర్ ఓ తూమ్ రవీందర్ ,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, క్రైస్తవ మత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్ర

ఏ పీ లో ఫ్రీ బస్సు పథకం

2000 బస్సులు 11,500 మంది సిబ్బంది అవసరం

ఎపి న్యూస్ ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చుతూ వస్తోంది. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని త్వరలో అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది

దీనిపై ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను తాజాగా ప్రభుత్వానికి అందించారు. ఈ నివేదిక ప్రకారం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తే.. ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని పేర్కొన్నారు.

11,500 మంది సిబ్బంది అవసరం

రోజుకు సగటున దాదాపు 10 లక్షల మంది వరకు ప్రయాణికులు సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. అంతేకాకుండా ఇప్పుడున్న బస్సులకి అదనంగా మరో 2,000 బస్సులు అవసరమవుతాయని నివేదికలో వెల్లడించారు. అదే సమయంలో సిబ్బంది కూడా ముఖ్యమన్నారు. దాదాపు 11,500 మంది సిబ్బందిని నియమించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో 5వేల మంది డ్రైవర్లు, మరో 5వేల మంది కండక్టర్లు, 1500 మంది మెకానిక్లు, ఇలా మొత్తంగా 11,500 మంది సిబ్బంది అవసరం అవుతారని భావిస్తున్నారు.

అలాగే ఎంత రాబడి తగ్గుతుంది, ఏఏ బస్సులకు డిమాండ్ ఉంటుందనే వివరాలతో ప్రభుత్వానికి నివేదికను అందించారు. ఇక ఈ పథకాన్ని అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఫ్రీ బస్ ప్రయాణం తీరును అధికారులు పరిశీలించనున్నారు. దీనిపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో రీసెంట్గా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం అధికారులిచ్చిన నివేదిక చూసి ఇతర రాష్ట్రాల ఫ్రీ బస్ పథకం తీరును పరిశీలించనుంది

ఇదిలా ఉంటే ప్రస్తుతం ఆర్టీసీ నుంచి రోజు వారి రాబడి రూ.16 కోట్ల నుంచి రూ.17 కోట్ల వరకు వస్తోంది. అందులో మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు రూ6-7 కోట్లు. మరి ఫ్రీ బస్ ప్రయాణం అమలులోకి వస్తే ఆ రాబడి మరి రాదు. అంతేకాకుండా నెలకు సగటును రూ.200 కోట్లు ఆర్టీసీ కోల్పోతుంది.

బొల్లాపల్లిలో విషాదం..

విద్యుత్ షాక్తో మహిళ మృతి

పల్నాడు జిల్లా.బొల్లాపల్లి మండలం.వెల్లటూరు విద్యుత్ షాక్కు గురై మహిళ మృతి చెందింది. వెల్లటూరు గ్రామంలో నివసిస్తున్న విజయలక్ష్మి తన గృహంలోని డ్రైనేజీలో పూడిక తీయడం కోసం డాబా మీద ఉన్న ఐరన్ రాడ్ తీసుకుని వస్తుండగా రాడ్కు వైర్లు తగిలి కరెంటు షాక్ తగిలి మృతి చెందినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు.

క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి విడదల రజిని శుభాకాంక్షలు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ క్రైస్తవులందరికీ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ,ఆకాశమంతటి సహనం,అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలనిబీక్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని శ్రీమతి విడదల రజిని పేర్కొన్నారు.

ఏపీలో కొత్త సంవత్సరంతో పాటే మారనున్న డీజీపీ, సీఎస్.. మరి ఈ లిస్ట్‌లో ఉన్నది ఎవరు..?

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సంవత్సరంతో పాటే.. కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలు కూడా రానున్నారు. ప్రస్తుత సీఎస్ నీరబ్‌కుమార్, డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీకాలం ఈ నెలతో పూర్తవుతుండడంతో.. కొత్త సీఎస్, డీజీపీ కోసం కసరత్తు మొదలుపెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధాన్యాలను పకడ్బందీగా అమలు చేసే అధికారుల కోసం ఏపీ సీఎం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ లిస్ట్‌లో ఉన్నది ఎవరు..? వినిపిస్తున్న పేర్లు ఏంటి..? అన్నదీ ఆసక్తికరంగా మారింది.

నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న సీఎస్ నీరబ్ కుమార్ ప్లేస్‌కోసం ముగ్గురు సీనియర్ అధికారులు పోటీపడుతున్నారు. ఈ ముగ్గురిలో విజయానంద్, సాయి ప్రసాద్, ఆర్పీ సిసోడియా పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరి పదవీకాలం ఆధారంగా ఎవరిని నియమించాలనే విషయమై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

చంద్రబాబు సీఎం అయ్యాక ద్వారకా తిరుమలరావు డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఆరేడు నెలల్లో ప్రభుత్వం అప్పగించిన కీలక కేసులను సమర్థంగా తిరుమలరావు డీల్ చేశారు. అయితే డీజీపీ పదవీకాలం పొడిగించిన సందర్భం ఇంతవరకూ లేకపోవడంతో.. తిరుమలరావు స్థానంలో కొత్త డీజీపీ నియామకం తప్పకపోవచ్చుంటున్నాయి ప్రభుత్వ వర్గాలు

ఇదిలావుంటే, 1990 ఏపీ బ్యాచ్‌కు చెందిన అంజనీ కుమార్, అంజనీ సిన్హాలు కోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అందువల్ల వారికి అవకాశం లేనట్టే. దీంతో 1992 ఏపీ కేడర్‌కు చెందిన హరీష్ కుమార్ గుప్తాకే మళ్లీ అవకాశం దక్కవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరి చంద్రబాబు ఆయనకే అవకాశమిస్తారా..? లేక ఎవరైనా కొత్తవారిని తీసుకొస్తారా..? అనే ఆసక్తి నెలకుంది..!!

టిడిపి శాశ్వత సభ్యత్వం పొందిన

టిడిపి రాష్ట్ర యువ నాయకుడు వడ్లమూడి వెంకట కిషోర్.

కాకతీయ,రొంపిచర్ల :మండలంలో కర్లకుంట గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు వడ్లమూడి వెంకట కిషోర్ టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేట టిడిపి కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వ కార్డు తీసుకొన్నారు. టిడిపి శాశ్వత సభ్యత్వం పొందిన కిషోర్ ను శాసనసభ్యులు డాక్టర్ అరవిందబాబు అభినందించారు. టిడిపి బలోపేతానికి యువత ముందుకు రావాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై టిడిపి లో కాకుండా, ఇతర పార్టీల నుండి ఎక్కువ మంది టిడిపి సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు.శాశ్వత సభ్యత్వం పొందిన కిషోర్ ను టిడిపి మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య,తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాఖమూరి మారుతీ, నాగూర్ పలువురు టిడిపి నాయకులు అభినందించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 10 లక్షలు మోసం చేసాడని ఓ యువకుడు ఆవేదన

పల్నాడు జిల్లా....నకరికల్లు మండలం కండ్లగుంటకి చెందిన జడ గణేశ్ జర్మనీ తీసుకువెళ్లి ఉద్యోగం ఇస్తానని మోసం చేశాడని సోమవారం నరసరావుపేటలోని ఎస్పీకి కూనల రాజేశ్ అనే యువకుడు ఫిర్యాదు చేశారు. గణేశ్ సొంత గ్రామానికి చెందిన వారిని నమ్మించి మోసం చేసాడని తెలిపారుగత మూడేళ్ల నుంచి జర్మనీలో ఉంటున్నట్లు గణేశ్ నమ్మించి ఉద్యోగం ఇస్తానని రూ. 10 లక్షలు తీసుకొని మోసగించాడని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని పోలీసులు ను వేడుకున్నాడు

మాజీ మంత్రి కాకాణి అనుచరుడు లైంగిక వేధింపులు గురుచేసాడని మహిళ ఫిర్యాదు... అరెస్ట్ చేసిన పోలీసులు ఓ మహిళ ఆవేదన....

మాజీ మంత్రి అనుచరుడు ఓ మహిళను లైంగికంగా వేధించాడు.తిరుపతి జిల్లా నాయుడుపేట పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఓ చిరుద్యోగి 2021లో మరణించాడు. భర్త ఉద్యోగాన్ని భార్యకు వచ్చేలా, ఇతర ప్రయోజనాలు అత్తమాలకు వచ్చేలా వెంకటశేషయ్య రాజీ కుదిర్చాడు. 'లైంగిక వాంఛ తీరిస్తేనే ఉద్యోగం ఇప్పిస్తానని అతడు బెదిరించాడు. గత్యంతరం లేక అంగీకరించడంతో.. నాపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు' అని బాధితురాలు పేర్కొంది. పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది..

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు

నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు గారు రైతులకు భరోసా ఇచ్చారు. గత శనివారం కురిసిన అకాల వర్షంతో ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ గారు వ్యవసాయ అధికారులతో మరియు మక్కెన మల్లికార్జున రావు గారు కలిసి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంట వివరాలను సమగ్రంగా ప్రభుత్వానికి నివేదించాలని చీఫ్ విప్ జీవి గారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్య పడవద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం

రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. పర్యాటకాభివృద్ధి కోసం కొత్త బోర్డు కృషి చేస్తుందని పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని ఏపీటీడీసీ కార్యాలయంలో బోర్డు సమావేశం జరిగింది. కొత్త టూరిజం పాలసీతో పాటు పలు కీలక తీర్మానాలను బోర్డు ఆమోదించింది. ఏపీలో పర్యాటకాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కొత్త టూరిజం పాలసీ 2024-29 అభివృద్ధిదాయకంగా, వినూత్నంగా ఉందన్నారు. దీని ద్వారా పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తామని తీర్మానించారు. ముఖ్యంగా బీచ్ కారిడార్ అభివృద్ధి, టెంపుల్ సర్క్యూట్స్, అడ్వెంచర్ టూరిజం, జీడీపీ పెంపు, ఉపాధి కల్పన, పర్యాటకులకు రూమ్స్ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని బోర్డు సభ్యులు తీర్మానం చేశారు. బోర్డు సమావేశంలో ఎండీ ఆమ్రపాలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH
TOURISM AUTHORITY

సెప్టిక్ ట్యాంక్ లోని వ్యర్థాలను బహిరంగ ప్రదేశములలో డంపింగ్ చేయరాదు....

సెప్టిక్ ట్యాంక్ యజమానులు, డ్రైవర్లకు, వర్కర్లకు కౌన్సిలింగ్... మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్

సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో డంపింగ్ చేయకూడదని యజమానులు, డ్రైవర్లు , సిబ్బందినీ మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. మంగళవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సెప్టిక్ ట్యాంక్ యజమానులు, డ్రైవర్లు, సిబ్బంది కి వెంకట్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశములలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను డంపింగ్ చేయడం వలన వాటి నుండి వచ్చే దురవాసన తో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ఎట్టి పరిస్థితులను ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలను విడుదల చేయరాదన్నారు. ఈ వ్యర్థాల వల్ల ప్రజలకు ప్రాణాంతకరమైన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉన్నందువలన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో విడుదల చేయరాదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై ఎంటిఎం సి కమిషనర్ అలీమ్ భాష దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ వ్యర్థాలను డంపింగ్ చేసేందుకు ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే ఆ వ్యర్థాలను వదిలివేయాలని ఎస్ ఐ వెంకట్ వారికి సూచించారు. బహిరంగ ప్రదేశాలలో డంపింగ్ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై వెంకట హెచ్చరించారు.

పల్నాడులో BSP నిరసన సెగ

బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సోదరి కుమారి మాయావతి గారి ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా భాగంగా పలనాడు జిల్లాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరవనీయులు శ్రీ వందన కుమార్ గారు శ్రీ వందన కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు పార్లమెంటులో భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పై కేంద్ర హెూం మంత్రి అహంకారపూరితమైన వ్యాఖ్యలకు నిరసనగా బీఎస్పీ ర్యాలీ నిర్వహించడం జరిగింది పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే భారతజాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమిత్ సార్ కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని తన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల సైదులు యాదవ్ శ్రీనల్లపు కోటేశ్వరరావు వినుకొండ ఇన్చార్జి మాసిపోకు ఏసోబు సత్తనపల్లి ఇంచార్జ్ పేరు పోగు నవీన్ కుమార్ మీడియా ఇన్చార్జ్ కంభంపాటి నాగ వంశీ బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ అంకమ్మరావు కాజా భాయ్ రిజ్వాన్ ఆవుల మణికంఠ షేక్ మస్తాన్ వలి నమ్మిక రమేష్ ముదిరాజ్ మరియు బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఇడుపులపాయలో మాజీ ముఖ్యమంత్రి

ఇడుపులపాయ, వైఎస్సార్ జిల్లామాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత సీఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళు లర్పించిన వైయస్ జగన్

వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి

చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది

గ్రామ, పట్టణ స్థాయిల్లో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించాలి

24 గంటల్లోపే రైతు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ

దిగ్విజయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

విజయవాడ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం ఇతి వృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఇది ప్రతి ఒక్క వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం–2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతం లో చిన్న చిన్న షాప్స్ లో మనకి ఎక్స్చేంజ్ ఆఫర్ ఉండేది కానీ అలా ఇప్పుడు లేదన్నారు. ప్రతి పౌరుడికి రక్షణ తో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు.. మన ప్రధాన హక్కులు మనం ఇపుడు మర్చిపోతున్నామన్నారు. ఈ చట్టం గురించి మనం లోతు గా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుండి వినియోగదారుల పరిరక్షణకు చట్టం తీసుకురావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల ముందుకు తీసుకువెళ్ళినపుడే దానికి న్యాయం జరుగుతుందన్నారు. చట్టాన్ని గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచడమే కాకుండా కమిటీలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు సేల్స్ పెంచుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని కట్టడడిచేయాలంటే చట్టం పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొవాలన్నారు. జిల్లాల్లో ఫుడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి తో చర్చించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాలను ఆదుకునే విధంగా వినియోగదారుల చట్టంలో మార్పులను పొందుపరిచారన్నారు. వినియోగదారుడికి నష్టం జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకువచ్చినాయన్నారు. ఏ చిన్న విషయంలో అయినా వినియోగదారుడు నష్టపోతే ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రెండు సంవత్సరాల వరకూ ఫిర్యాదు చేయవచ్చున్నారు. చట్టంపై అవగాహన లేకపోవడం వలన అనేకమంది వినియోగదారులు మోసపోతున్నారన్నారు. విద్యార్థులు మన దేశ భావి భారత పౌరులని వీరు చట్టంపై అవగాహనా పెంచుకోవాలన్నారు. టాక్స్ అనేది ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరుగా ఉంటుందని దీనిపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. వినియోగదారుల హక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ జి. వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినియోగదారుల హక్కుల కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహనా కోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమైన పోటీలు నిర్వహించామన్నారు. వినియోగదారుల హక్కులను విరివిగా తీసుకువెళ్ళడానికి టెక్నాలజీని ఆయుధంగా వాడుకోవాలని, ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటుగా బాధ్యతలు కూడా తీసుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో రూ. 7 కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల హక్కు చట్టంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజషన్ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా అవార్డు మెమెంటో అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనన్, బిఐఎస్ జేడి రమాకాంత్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రసాద్, పాపారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం

రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత

విజయవాడ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): చెట్లు పెంచుతూ, సేంద్రీయ సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా..? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్ ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. గత వేసవిలో నమోదైన ఉష్ణోగ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్లతోనే పచ్చని జీవితాలుసాధ్యమవుతాయన్నారు. పురుగుల మందులు, ఎరువుల స్థానంలో సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమవరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు. నగర వాసులు ఫ్లవర్ షోను సందర్శించి మొక్కలు, సేంద్రీయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అంతకుముందు ఫ్లవర్ షో సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు నిర్వాహాకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

పార్టీ కోసం కష్టపడితే..ఇష్టపడే వారే కొండా దంపతులు

వరంగల్ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్

మొగులపల్లి,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారినే కొండా దంపతులు గుర్తించి ఇష్టపడతారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ అన్నారు. మంగళవారం కొండా దంపతుల ఆదేశాల మేరకు..గోపాల నవీన్ రాజ్ సూచనల మేరకు వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ నేతృత్వంలో 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుసుమ సతీష్ బిట్టు, మక్బూల్ లు కాంగ్రెస్ పార్టీ 20వ డివిజన్ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. 20వ డివిజన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షులుగా రాయల పావని, బండి హైమావతి, ప్రధాన కార్యదర్శిగా కుక్కమూడి సరిత, జాయింట్ సెక్రటరీగా దుప్పటి నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నారగోని స్వప్న–మురళీ గౌడ్, కుసుమ సతీష్ బిట్టు, మక్బూల్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి వారు నియామక పత్రాలను అందజేశారు.

జస్టిస్ జి.నరేందర్ తీర్పులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం

రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

JUSTICE G.NARENDAR
JUSTICE RAO RAGHUNANDAN RAO

విజయవాడ,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే విధంగా న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇచ్చిన పలు తీర్పులు భవిష్యత్తు తరాల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉంటాయని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ జి.నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న సందర్భంగా మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ సేవలను కొనియాడారు. హైకోర్టు న్యాయమూర్తిగా స్వల్పకాలమే వీరు పనిచేసినప్పటికీ, పెద్ద సంఖ్యలో పలు కేసులను సునాయాసంగా పరిష్కరించి అందరికీ ఆదర్శనంగా నిలిచారన్నారని అభినందించారు. పలు కేసుల్లో వీరు ఇచ్చిన తీర్పులు న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలపై వీరికి ఉన్న అపారమైన జ్ఞానాన్ని, అవగాహనను ప్రతిబించే విధంగా ఉన్నాయని, అవి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శంగా ఉంటాయనడంలో ఎటు వంటి సందేహం లేదని ప్రశంసించారు. ఏ.పి. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా జస్టిస్ జి.నరేందర్ స్వల్ప కాలమే పనిచేసినప్పటికీ రెండు సార్లు జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించి దీరకాలికంగా పెండింగ్ లో ఉన్న పలు కేసులను పరిష్కరించారని అభినందించారు. ఈ ఏడాది సెప్టెంబరు 14 న నిర్వహించిన జాతీయ లోక్ అథాలత్ లో దాదాపు 78,937 పెండింగ్ కేసులను, 48,106 ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారన్నారు. ఈ నెల 14 న నిర్వహించిన మరో జాతీయ లోక్ అథాలత్ లో రికార్డు స్థాయిలో 1,22,977 కేసులను పరిష్కరించారని అభినందించారు. విజయవాడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో వైద్య శిభిరాన్ని నిర్వహించి 57 మంది బదిరులకు వినికిడి పరికరాలు పంపిణీచేయించారని, అంధులకు వైద్య పరీక్షలు చేయించి ఇద్దరు అంధులకు తిరిగి చూపు వచ్చేలా వీరు ప్రయత్నించడం ఎంతో అభినందనీయమైన విషయమన్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబరు మాసాల్లో జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో దాదాపు 5,460 మంది మహిళలకు న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారన్నారు. వీరి నేతృత్వంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల లీగల్ సర్వీసుల ద్వారా దాదాపు 110 దివ్యాంగుల పాఠశాలలు, గృహాల్లోని దివ్యాంగుల జీవన స్థితిగతులు, ఆహార భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తనిఖీ చేయించారన్నారు. పరిపాలనా మరియు న్యాయ పరంగానే కాకుండా పలు కమిటీల్లో సభ్యులుగా వ్యవహరిస్తూ వీరు న్యాయ వ్యవస్థకు గుణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు. ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్గా మరింత ఉత్తమ మైన సేవలు అందజేసి మంచి పేరుప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న జస్టిస్ జి.నరేందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేవలం 14 మాసాలే విధులు నిర్వహించినప్పటికీ తోటి న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ అధికారులు, సిబ్బంది చూపి ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. వీటికి తోడు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తనపై మంచి ప్రేమాభిమానలు చూపడంతో పాటు తన విధులను సంతృప్తి కరంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందజేయడం వల్లే తాను ఈ 14 మాసాలు తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, తాను సాధించిన విజయాల్లో సగం క్రెడిట్ వారికే చెందుతుందంటూ కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన విజయాల్లో బార్ సభ్యుల సహకారం కూడా మరువలేనిదంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మరియు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు మాట్లాడుతూ జస్టిస్ జి.నరేందర్ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు.అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు

నిరుపేదల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తా.

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్

వివిద పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికల సందర్భముగా

కమలాపూర్,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): కమలాపూర్ మండల పరిధిలోని ఐదు గ్రామాల నుండి ప్రణవ్ సమక్షంలో సుమారు 300 మంది టిఆర్ఎస్, బిజెపి పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు జరిగాయి. బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికిన అంబాల గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఫలాలను ఇంటింటికి చేర వేసేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ లో చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. అనంతరం వొడితల ప్రణవ్ సమక్షంలో, కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్,మాజీ సర్పంచ్ కెత్తె రవి, మార్కెట్ డైరెక్టర్ కెత్తె విజేందర్ ఆధ్వర్యంలో మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. ఏడాది కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, చేసేదే చెప్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా సంక్షేమ పథకాలను కూడా అతి త్వరలోనే అందజేస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, తాటిపాముల రాములు, బిక్షపతి, కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మౌటం కుమారస్వామి, మట్ల రవీందర్, ధర్మల సదానందం, వాసాల శ్రీనివాస్, విష్ణుదాసు వంశీ, యుగేందర్, నాంపల్లి ప్రభాకర్, పరశురాం, బండారి కనకమల్లు సీనియర్ నాయకుల మామిడాల సమ్మయ్య, బోయిన విజయ్, బోయిని శివ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్, మండల వైస్ ప్రెసిడెంట్ ఎంబడి తేజ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,24 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య క్రాంతి

మీ పాదాలు, చేతులు మాటి మాటికీ చల్లబడుతున్నాయా?

హెల్త్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): సాధారణంగా వాతావరణం చల్లగా ఉంటే కాళ్లు, చేతులు, పాదాలు చల్లబడటం కామన్. ఇలా ఎప్పుడో ఒకసారి జరుగుతుంది. కానీ కొందరికీ ఎల్లవేళలా ఇలా పాదాలు, చేతులు చల్లగానే ఉంటాయి. ఇది అనారోగ్యానికి సంకేతం. మీలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు..

చల్లని గాలి ఒంటికి తాకితే ఒక్కసారిగా చేతులు, కాళ్ళలో రక్త ప్రసరణ తగ్గిపోతుంది. అనంతరం కాసేపటికే ఒళ్లు మళ్లీ వేడెక్కుతుంది. ఇలా చల్లని వాతావరణంలో శరీర భాగాలు వేడెక్కుతున్నాయి అంటే అది మంచి ఆరోగ్యం అని అర్థం. అంటే శరీరంలో రక్తప్రసరణ సవ్యంగా సాగుతుందని అర్థం. కానీ చేతులు, కాళ్ళు విపరీతంగా చల్లగా ఉండి, మంచులా చల్లగా మారిపోతే శరీరంలో పలు పోషకాల నిర్దిష్ట లోపానికి సంకేతం అని అర్థం. అసలు చేతులు, కాళ్లు ఎందుకు చల్లగా మారతాయో ఇక్కడ తెలుసుకుందాం..

చల్లని పాదాలకు కారణాలు : చేతులు, కాళ్ళు చల్లగా మారడం వెనుక ఉన్న అతిపెద్ద కారణాలలో ఒకటి వారి రక్త ప్రసరణ సరిగా లేకపోవడం. ఇది రక్త ప్రసరణను తగ్గిస్తుంది. దీని కారణంగా, శరీర ఉష్ణోగ్రత తగ్గడం ప్రారంభమవుతుంది. చల్లటి పాదాలకు మరో ప్రధాన కారణం రక్త ప్రసరణ ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం. దీని వల్ల రక్త ప్రసరణ తగ్గి పాదాలు చల్లగా మారతాయి. అంతేకాకుండా, కాళ్ళు, చేతులు ఎల్లప్పుడూ చల్లగా మారితే కొన్ని రకాల వ్యాధులు దాడి చేస్తాయి.

రక్తహీనత: శరీరంలో ఎర్రరక్తకణాలు తగ్గుముఖం పట్టినా పాదాలు చల్లగా మారతాయి. రక్తహీనతతో బాధపడుతున్న రోగి శరీరంలో రక్తం లేకపోవడంతో బాధపడుతున్నాడు. దీని కారణంగా పాదాలు చల్లబడటం ప్రారంభిస్తాయి. అలాగే బి12, ఫోలేట్, ఐరన్ లోపం కారణంగా కూడా పాదాలు చల్లగా మారతాయి. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి కారణంగా కూడా పాదాలు చల్లబడతాయి.

మధుమేహం : ఎప్పుడైనా మీ పాదాలు చల్లగా ఉన్నప్పుడు మీ రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోవాలి. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో షుగర్ లెవెల్స్ పెరగడం లేదా తగ్గడం వల్ల వారి పాదాలు చల్లగా మారుతాయి.

నరాల సమస్య : చల్లని పాదాలు ఉన్నవారికి నరాల సంబంధిత సమస్యలు ఉండవచ్చు. ఒత్తిడి, ఏదైనా ఇతర ప్రమాదాల కారణంగా నరాల సమస్యలు సంభవిస్తాయి.

చలికాలంలో ఈ ఆకుకూర తింటే.. ఎన్నో పోషకాలు..

హెల్త్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఆవాలు, ఆవాల ఆకులు, ఆవ పిండిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ శరీరంలో ఐరన్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఆవ కూర తినటం వల్ల జీవక్రియ రేటు కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. ఆవ ఆకులలో డైటరీ ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.చలికాలంలో శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకోసం పోషక విలువలున్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో తగినంత మొత్తంలో ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూర తినడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఆవ కూరలో ఫోలేట్ ఉంటుంది. ఇది గుండెకు మేలు చేస్తుంది. ఆవపిండిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఆవపిండిలో కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ ఆకుకూరలు తినడం వల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలు దూరమవుతాయి. ఆవపిండిలో తగినంత మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దీనిని తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీనితో పాటు ఆవాలు తినడం వల్ల శరీరానికి తగిన శక్తి లభిస్తుంది. ఆవపిండిలో ఫైబర్ ఉంటుంది. ఇది చాలా కాలం పాటు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. దీన్ని తినడం వల్ల వేగంగా బరువు తగ్గడంతోపాటు స్థూలకాయం కూడా దూరమవుతుంది.

ఆవపిండిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆవాలు, ఆవాల ఆకులు, ఆవ పిండిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ శరీరంలో ఐరన్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఆవ కూర తినటం వల్ల జీవక్రియ రేటు కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. ఆవ ఆకులలో డైటరీ ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఈ లక్షణాలు కనిపిస్తే చక్కెరను అధికంగా తింటున్నారని అర్థం..!

హెల్త్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఏ ఆహారాన్ని కూడా మనం అతిగా తినరాదు. అతిగా తినడం వల్ల ఔషధం కూడా విషంగా మారుతుందని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో బయటి తిండి అతిగా తింటున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడి వాటిని లాగించేస్తున్నారు. కొందరు ప్రతి రోజూ జంక్ ఫుడ్‌ను తింటుంటే మరికొందరు వారంలో 2 లేదా 3 రోజుల పాటు ఇదే ఫుడ్‌ను తింటున్నారు. బయట లభించే ఆహారాలు కాస్త రుచిగానే ఉంటాయి కనుక మరింత ఎక్కువ ఆహారాన్ని లాగించేస్తుంటారు. ఇక ఇదే జాబితాలో స్వీట్లు కూడా ఉంటాయి. స్వీట్లు అన్నా చాలా మందికి ఎంతో ఇష్టంగానే ఉంటుంది. ఈ క్రమంలోనే తమకు నచ్చిన స్వీట్లను అయితే మరీ ఎక్కువగా లాగించేస్తారు. అయితే చక్కెర ఎక్కువ తినడం మంచిది కాదని, ఇది మనకు అనేక విధాలుగా హాని చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పలు లక్షణాలు కనిపిస్తుంటే మాత్రం మీరు చక్కెరను ఎక్కువగానే తింటున్నట్లు అర్థం చేసుకోవాలని వారు అంటున్నారు. ఇక ఆ లక్షణాలు ఏమిటంటే..

తీపి తినాలనిపిస్తుంది..

ఎంత ఆహారం తీసుకున్నప్పటికీ ఇంకా శక్తి లేనట్లుగా నీరసంగానే ఉంటే అప్పుడు మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నట్లు భావించాలి. ఈ విధంగా జరిగితే మీలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. డయాబెటిస్ వస్తుంది. దీంతో ఆహారం తిన్నా కూడా శరీర కణాలకు అందదు. ఫలితంగా ఎంత తిన్నా కూడా ఇంకా నీరసంగానే శక్తి లేనట్లు అనిపిస్తుంది. కనుక మీకు ఇలా అవుతుంటే మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నారేమో ఒక్కసారి చెక్ చేసుకోండి. అలా తింటుంటే వెంటనే వాటిని తినడం తగ్గించండి. లేదంటే డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ఇక తీపి పదార్థాలను అధికంగా తినే వారికి ఆ యావ ఎక్కువగా ఉంటుంది. పదే పదే తీపి తినాలనిపిస్తుంది. ఇలా జరుగుతున్నా కూడా మీరు చక్కెరను ఎక్కువగా తీసుకుంటున్నట్లు అర్థం చేసుకోవాలి. ఈ అలవాటును వెంటనే మానుకోవాలి. లేదంటే నష్టం జరుగుతుంది.

చర్మ సమస్యలు..

అధికంగా బరువు పెరగడం కూడా చక్కెర ఎక్కువ తింటున్నారనడానికి సంకేతంగా చెప్పవచ్చు. మీరు ఉన్నట్లుండి సడెన్‌గా బరువు పెరిగితే మీ ఆహారంలో చక్కెర లేదా పిండి పదార్థాలు ఎక్కువగా చేరుతున్నాయేమో గమనించండి. అలా గనక జరిగితే డైట్‌ను కంట్రోల్ చేయండి. ఆయా ఆహారాలను తక్కువగా తీసుకునేందుకు లేదా పూర్తిగా మానేసేందుకు ప్రయత్నించండి. దీంతో బరువు తగ్గుతారు. ఫలితంగా చక్కెర లేదా పిండి పదార్థాలను తినాలనే యావ తగ్గుతుంది. చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తినే వారికి తరచూ దురదలు వస్తుంటాయి. చర్మం రంగు మారుతుంది. కొందరికి గజ్జి కూడా వస్తుంది. అలాగే చర్మం పగిలినట్లు అవుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా మీరు చక్కెరను అధికంగా తింటున్నట్లు అర్థం చేసుకోవాలి.

ఆందోళన, కంగారు..

చక్కెర లేదా పిండి పదార్థాలను అధికంగా తినేవారికి మూడ్ కూడా సరిగ్గా ఉండదు. ఎల్లప్పుడూ ఏదో కోల్పోయిన భావనలో ఉంటారు. అలాగే మూడ్ మారుతుంటుంది. ఆందోళన, కంగారు, చిరాకు ఉంటాయి. ఈ లక్షణాలు గనక ఉంటే మీరు చక్కెరను అధికంగా తింటున్నట్లు అర్థం చేసుకోవాలి. చక్కెర లేదా పిండి పదార్థాలను అధికంగా తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థపై సైతం ప్రభావం పడుతుంది. దీంతో శరీర రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. ఫలితంగా సులభంగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడతారు. ఇన్‌ఫెక్షన్లు ఒక పట్టాన తగ్గవు. కాబట్టి ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే జాగ్రత్త పడండి. మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నట్లు తెలుసుకోండి. ఆ పదార్థాలను తినడం తగ్గించండి. లేదా పూర్తిగా మానేయండి. బదులుగా తాజా పండ్లు లేదా కూరగాయలు, ఆకుకూరలను తినండి. దీంతో ఈ లక్షణాలన్నీ దూరమవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు.

ఎట్టకేలకు చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల.. ఫిబ్రవరి 23న భారత్-పాక్ మ్యాచ్

ICC
CHAMPIONS TROPHY

స్పోర్ట్స్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఎట్టకేలకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది పాక్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్న విషయం తెలిసిందే. ట్రోఫీ షెడ్యూల్‌ను మంగళవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ఐసీసీ ఈవెంట్ ఫిబ్రవరి 19న మొదలవనున్నది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్ కరాచీలో న్యూజిలాండ్‌తో తలపడనున్నది. పాకిస్థాన్ చివరి లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో రావల్పిండిలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23 (ఆదివారం) జరుగనున్నది. మెగా టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొననున్నాయి. ఇందులో గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్-బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ జట్లు ఉన్నాయి.ఐసీసీ ఈవెంట్‌లో భారత్‌లో తొలి మ్యాచ్‌ని ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. ఆ తర్వాత పాక్‌తో.. మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది. భారత్ మ్యాచులన్నీ దుబాయి వేదికగా జరుగనున్నాయి. భారత్ మ్యాచులు మినహా మిగతా మ్యాచులన్నీ పాక్ వేదికగా జరుగుతున్నాయి. మార్చి 4, మార్చి 5 తేదీల్లో రెండు సెమీఫైనల్స్ జరుగుతున్నాయి. రెండు సెమీ ఫైనల్స్‌కు రిజర్వ్ డే ఉంటుంది. మార్చి 9న ఫైనల్‌కు సైతం రిజర్వ్ డే ఉంటుంది. భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తే.. ఆ మ్యాచులన్నీ దుబాయిలోనే జరుగుతాయి. టీమిండియా క్వాలిఫై కాకపోతే పాక్‌లోనే జరుగుతాయి. టీమిండియా ఫైనల్‌కు చేరుకోకపోతే ఫైనల్ లాహోర్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ టైటిల్ రేసులో నిలిస్తే యూఏఈలో జరగనుంది. భారత జట్టును పాక్‌కు పంపేందుకు కేంద్రం నిరాకరించడంతో బీసీసీఐ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని పట్టుబట్టింది. ఈ క్రమంలో ఐసీసీ పాక్‌ను ఒప్పించింది. అయితే, పాక్ సైతం షరతులు విధించింది. 2024-27 వరకు భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌ని సైతం హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాల్సిందేనని పట్టుబట్టగా.. అందుకు ఐసీసీ, బీసీసీఐ అంగీకారం తెలిపాయి. దాంతో ఐసీసీ ఈవెంట్లలో ఈ రెండు జట్లు తటస్థ వేదికల్లో తలపడనున్నాయి.



CHAMPIONS TROPHY 2025 · PAKISTAN FIXTURES
19 FEBRUARY - 9 MARCH 2025

	KARACHI	LAHORE	RAWALPINDI	DUBAI
WED 19 FEB '25	PAK V NZ			
THU 20 FEB '25				BAN V IND
FRI 21 FEB '25	AFG V SA			
SAT 22 FEB '25		AUS V ENG		
SUN 23 FEB '25				PAK V IND
MON 24 FEB '25			BAN V NZ	
TUE 25 FEB '25			AUS V SA	
WED 26 FEB '25		AFG V ENG		
THU 27 FEB '25			PAK V BAN	
FRI 28 FEB '25		AFG V AUS		
SAT 01 MAR '25	SA V ENG			
SUN 02 MAR '25				NZ V IND
MON 03 MAR '25				
TUE 04 MAR '25				SEMI FINAL 1
WED 05 MAR '25		SEMI FINAL 2		RESERVE
THU 06 MAR '25		RESERVE		
FRI 07 MAR '25				
SAT 08 MAR '25				
SUN 09 MAR '25		FINAL		FINAL
MON 10 MAR '25		RESERVE		RESERVE

GROUP A
INDIA
NEW ZEALAND
PAKISTAN
BANGLADESH

GROUP B
SOUTH AFRICA
AUSTRALIA
AFGHANISTAN
ENGLAND

*IF INDIA QUALIFY FOR THE FINAL IT WILL BE PLAYED IN DUBAI

మనూను క్రికెటర్‌ను చేయాల్సింది.. ఖేల్‌రత్న నామినీ లిస్ట్‌లో చోటు దక్కకపోవడంపై షూటర్ తండ్రి ఆవేదన

స్పోర్ట్స్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):దేశ క్రీడా రంగ ప్రతిష్ఠాత్మక అవార్డు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న విజేతలను కేంద్రం త్వరలో ప్రకటించనుంది. అయితే, ఈ పురస్కారానికి సిఫారసు చేసిన జాబితా నిన్న బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఈ ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన స్టార్ షూటర్ మనూ భాకర్ పేరు లేకపోవడం సంచలనం రేపుతోంది. ఈ అంశంలో కేంద్రంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. అయితే, పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో మను పేరు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయిఇదే సమయంలో ఆమె ఈ అవార్డు కోసం అసలు దరఖాస్తు చేసుకోలేదనే వార్తలు వస్తున్నాయి. కానీ మనూ ఈ అవార్డుకు దరఖాస్తు చేసిందని మర్చంట్ నేవీలో చీఫ్ ఇంజినీర్ అయిన షూటర్ తండ్రి రామ్ కిషన్ చెబుతుండడం గమనార్హం. ఈ అంశంలో రామ్‌కిషన్ తీవ్ర నిరుత్సాహానికి గురైనట్లు తెలుస్తోంది. తన కుమార్తెను షూటర్‌ను కాకుండా క్రికెటర్‌ను చేసి ఉండాల్సిందని.. అప్పుడు మనూకు మరింత గుర్తింపు వచ్చేదని వ్యాఖ్యానించారు.

‘ఆమెను షూటర్‌ను చేసినందుకు చింతిస్తున్నాను. షూటర్‌కు బదులు మనూను క్రికెటర్‌ని చేసి ఉండాల్సింది. అప్పుడు తనకి అన్ని అవార్డులు, ప్రశంసలు దక్కేవి. మనూ ఒకే ఎడిషన్‌లో రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. ఇంత వరకూ ఎవరూ అలా చేయలేదు. తన కృషికి తగిన గుర్తింపు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఖేల్ రత్న అవార్డు కోసం మను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. తన పేరును ప్రభుత్వం పరిశీలిస్తుందని భావించింది. తీరా నామినీల లిస్ట్‌లో పేరు లేకపోవడంతో మనూ తీవ్ర ఆవేదనకు లోనైంది. తాను అసలు క్రీడాకారిణి కాకుండా ఉండాల్సిందని.. ఒలింపిక్స్‌కు వెళ్లి దేశానికి పతకాలు సాధించి ఉండాల్సింది కాదంటూ నా కూతురు తీవ్ర మనోవేదనకు గురైంది. ఒకవేళ ఆమె ఈ అవార్డుకు దరఖాస్తు చేయకపోయినా, తన ఘనతను చూసి కమిటీ ప్రతిపాదించాల్సింది’ అని ఆయన పేర్కొన్నారు.

వారి వల్ల నేను బతికి ఉన్నాను : వినోద్ కాంబ్లి

స్పోర్ట్స్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఆయన గతకొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో థానే జిల్లాలోని కల్వార్‌లో ఉన్న ఓ దవాఖానలో చేరారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్‌తో అతడు దవాఖానలో చేరగా వైద్య పరీక్షల్లో అతడి మెదడులో రక్తం గడ్డకట్టినట్టు తేలింది . ఈ క్రమంలో తన ఆరోగ్య పరిస్థితిపై కాంబ్లి తాజాగా స్పందించారు. వైద్యుల వల్ల తాను బతికే ఉన్నానని తెలిపారు. ‘ఇక్కడి డాక్టర్ల వల్ల నేను బతికి ఉన్నాను’ అంటూ హాస్పిటల్ బెడ్‌పై నుంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం కాంబ్లి స్టేట్‌మెంట్ వీడియో వైరల్ అవుతోంది.

మోకాలి గాయంపై ఆందోళన వద్దు: రోహిత్ శర్మ

స్పోర్ట్స్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఆస్ట్రేలియాతో జరిగే బాక్సింగ్ డే టెస్టు గురించి టీమిండియా జోరుగా ప్రిపరేవుతున్నది. అయితే ప్రాక్టీస్ సెషన్‌లో మోకాలికి గాయమైన అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే బ్యాటింగ్ పొజిషన్‌పై మాత్రం రోహిత్ సస్పెన్స్ పెట్టేశాడు. ఆదివారం ప్రాక్టీస్ టైంలో.. ఎంసీజీ మైదానంలో రోహిత్ గాయపడ్డాడు. బంతి అతని మోకాలికి బలంగా తగిలింది. అయితే ఆ గాయం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. మోకాలు బాగానే ఉన్నట్లు రోహిత్ చెప్పాడు.ఇక కేఎల్ రాహుల్ పర్ఫార్మెన్స్ వల్ల రోహిత్ తన బ్యాటింగ్ ఆర్డర్‌పై తర్జనభర్జన పడుతున్నాడు. జైస్వాల్, రాహుల్ సెట్ కావడంతో.. చివరి రెండు టెస్టుల్లో రోహిత్ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. చివరి మూడ ఇన్నింగ్స్‌లో అతను కేవలం 10, 3, 6 రన్స్ మాత్రమే చేశాడు. జట్టు ఏది ఉత్తమమో అదే చేయనున్నట్లు రోహిత్ తెలిపాడు. తన బ్యాటింగ్ పొజిషన్‌ను త్యాగం చేస్తున్నట్లు రెండో టెస్టు సమయంలో రోహిత్ చెప్పిన విషయం తెలిసిందే. బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆందోళన వద్దన్నాడు.

విరాట్ కోహ్లీ ఫామ్ గురించి కూడా రోహిత్ రియాక్ట్ అయ్యాడు. పెద్ద స్కోర్లు చేయలేకపోతున్న కోహ్లీ గురించి మాట్లాడుతూ.. అతను తప్పకుండా తన ఫామ్ సాధిస్తాడన్నాడు. ఆధునిక క్రికెట్‌లో కోహ్లీ ఓ మేటి బ్యాటర్ అని, మ్రాడన్-డే క్రికెటర్లు తమ మార్గాన్ని తామే ఎంచుకుంటారని రోహిత్ బదులిచ్చాడు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ చేసినా.. ఆ తర్వాత రెండో టెస్టులో 7, 11 రన్స్ చేశాడు. బ్రిస్బేన్‌లో కేవలం 3 రన్స్ మాత్రమే స్కోర్ చేశాడు. జైస్వాల్ స్వేచ్ఛ ఆడే రీతిలో అతన్ని ఎంకరేజ్ చేస్తున్నట్లు చెప్పాడు.ఇక ఆస్ట్రేలియా యువ బ్యాటర్ సామ్ కొంటాస్ .. బాక్సింగ్ డే టెస్టులో అరంగేట్రం చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఇండియన్ పేసర్ మహమ్మద్ షమీని ఆసీస్‌తో జరిగే మిగితా రెండు టెస్టులకు ఎంపిక చేయలేదు.

బెన్ స్టోక్స్ 3 నెలలు క్రికెట్‌కు దూరం

స్పోర్ట్స్ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయపడ్డాడు. అతని తొడ కండరాల్లో చీలిక వచ్చింది. దీంతో అతను మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. తొడకండరాలకు వచ్చే నెలలో స్టోక్స్‌కు సర్జరీ చేయనున్నారు. దీనిపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్టు సమయంలో స్టోక్స్ గాయపడ్డాడు. ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో ప్రారంభంకానున్న చాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో స్టోక్స్ కు చోటు దక్కలేదు. గతంలో కూడా కండరాల సమస్యతో స్టోక్స్ బాధపడ్డాడు. శ్రీలంకతో జరిగిన హోం సిరీస్, పాకిస్తాన్‌తో జరిగిన ఫస్ట్ టెస్టుకు అతను మిస్సయ్యాడు.

సినిమా న్యూస్

సముద్ర తీరాన సూర్య, పూజాహెగ్డే..

సూర్య 44 క్రిస్మస్ గిఫ్ట్ టైం ఫిక్స్


SURIYA44
TITLE
TEASER
25DEC24
11:00AM
A KARTHIK SUBBARAJ PADAM
SANTHOSH NARAYANAN MUSICAL
#SURIYA44

మూవీ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్): కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వరుస సినిమాలొస్తున్నాయని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ సినిమా సూర్య 44 . స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా సినిమా నుంచి మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న క్రేజీ వార్త రానే వచ్చింది. సూర్య 44 టైటిల్ టీజర్‌ను క్రిస్మస్ కానుకగా రేపు ఉదయం 11 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటిస్తూ ఓ లుక్ షేర్ చేశారు.

సముద్రతీరాన బెంచ్‌పై పూజాహెగ్డే కూర్చొని ఉండగా.. పక్కనే సముద్రంవైపు గులకరాళ్లు విసురుతుండటం చూడొచ్చు. క్రిస్మస్ కానుకగా గట్టిగానే ప్లాన్ చేశాదని ప్లాన్ చేశాదని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించబోతున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు.ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ శ్రియా శరణ్ స్పెషల్ సాంగ్ ఉండనుంది. ఈ పాటను గోవాలో వేసిన స్పెషల్ సెట్‌లో చిత్రీకరించినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే ప్రేమ కథ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

ప్రతీ పకోడిగాడు సమాజ సేవకుడే..


BAA, BAA,
BLACK SHEEP,
HAVE YOU ANY
CLUE
KICHCHA SUDEEPA IN
మాక్స్
RELEASING ON DECEMBER

మూవీ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్ . విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

ప్రభాస్ మూవీలోని పాపులర్ నేమ్‌తో..

ఆది సాయికుమార్ సినిమా


SHINING PICTURES
HAPPY BIRTHDAY
AADI SAIKUMAR
శంబాల
A MYSTICAL WORLD

మూవీ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకరు ఆదిసాయికుమార్ .ఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహిధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకెన్నడూ టచ్ చేయనట్వంటి పాయింట్, స్టోరీతో ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతుంది. ఈ చిత్రంలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడు. హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో.. విజువల్ ఫీస్ట్‌లా సినిమా ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీలో శంబాల ప్రపంచం ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడిదే పేరుతో సినిమా చేస్తూ ఈ సారి హిట్ పక్కా అంటూనే.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు ఆది సాయికుమార్.చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఆది ఈ సారి మాత్రం పక్కా ప్లాన్‌తో వస్తున్నాడని తాజా సినిమా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆది నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ శంబాల.డిసెంబర్ 23న ఆది సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శంబాల ఫస్ట్ లుక్ లాంచ్ చేశారని తెలిసిందే. మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తున్న ఆది లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

సయిూ మంజ్రేకర్ బర్త్ డే స్పెషల్..

హైప్ పెంచేస్తున్న నిఖిల్ ది ఇండియా హౌస్ లుక్

ABHISHEK AGARWAL ARTS
RAM CHARAN PRESENTS
V MEGA PICTURES
HAPPY BIRTHDAY TO OUR
Sati
SAIEE MANJREKAR
-TEAM
NIKHIL SIDDHARTHA IN
THE INDIA HOUSE
JAI MATA DI
RAM VAMSI KRISHNA

మూవీ న్యూస్, 24 డిసెంబర్(క్రాంతి న్యూస్):టాలీవుడ్ నిఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి ‘ది ఇండియా హౌస్’ స్టార్ హీరో రాంచరణ్ సమర్పిస్తున్నఈ సినిమాకు రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. సయిూ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.చాలా రోజుల తర్వాత మేకర్స్ ఫస్ట్ లుక్ రూపంలో ఆసక్తికర అప్‌డేట్ అందించారు. సయిూ మంజ్రేకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ నుంచి ఆమె పాత్రను పరిచయం చేశారు. సయిూ మంజ్రేకర్ ఇందులో సతి పాత్రలో నటిస్తుండగా.. నీలం రంగు చీరలో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తోంది.1905 బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో లవ్, రెవల్యూషనరీ ఎలిమెంట్స్‌తో సాగే కథాంశంతో ఈ చిత్రం రాబోతుంది. ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.ఈ మూవీని వీ మెగా పిక్చర్స్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మయాంక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కర్ణాటకలోని హంపి విరూపాక్ష దేవాలయంలో పూజా కార్యక్రమాలతో మొదలు కాగా.. ఈ వీడియో ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది.భారతీయ కథను గ్లోబల్ ఆడియెన్స్‌కు అందిస్తుండటం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమా ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుందంటూ రాంచరణ్ ఇప్పటికే ట్వీట్ చేసి సినిమాపై అంచనాలు పెంచేశాడని తెలిసిందే.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com